సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 41 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 02-05-

★తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి..
★మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
★కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
★గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి
★పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ
★ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ

### ఎమ్మెల్యేల కంటే
# ప్రజలే ముఖ్యం


**22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం**
**సంక్షేమానికి పెద్దపీట: చంద్రబాబు**
**ప్రజలతోనే నా నిబద్ధత**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. నేడు కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు 'శ్రమ శక్తి' పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. మిగతా 2లో

### 'అద్భుతం అంటూ నమ్మించి..
# ఇలా దోచుకుంటున్నారు'

అమరావతికి ప్రజాధనం భారీగా వృథా: సజ్జల సంచలన వ్యాఖ్యలు
రూ. 2400 కోట్లతో అమరావతి అభివృద్ధికి రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాధనాన్ని రాజధాని కోసం భారీగా వృథా చేస్తున్నారని ఆయన ఆరోపణలు చేశారు.



రూ. 2400 కోట్లతో అమరావతి అభివృద్ధికి రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.( పజాధనాన్ని రాజధాని కోసం భారీగా వృథా చేస్తున్నారని ఆయన మిగతా 2లో

### మందుల సరఫరా వ్యవస్థలో
## సమగ్ర మార్పులు తెస్తాం!




❋ఆస్పత్రుల్లో మందుల కొరత కథనాలపై సత్యకుమార్
❋ప్రభుత్వాసుపత్రులకు మందుల సరఫరా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.
❋ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరతపై మీడియాలో వరుస కథనాల నేపథ్యంలో మంత్రి సచివాలయంలో అత్యవసర సమీక్ష చేపట్టారు.

ప్రభుత్వాసుపత్రులకు మందుల సరఫరా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తామని

### ప్రజల కష్టాల కన్నా
# అమరావతి పనులకే ప్రాధాన్యమా?

**ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు**

●రాష్ట్రంలో ఇంధన కొరతపై ప్రభుత్వంపై వైఎస్ షర్మిల విమర్శలు
●ప్రజలు, రైతులను కాదని కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణ
●అమరావతి కాంట్రాక్టర్ల కోసం డీజిల్ కోరడాన్ని తప్పుబట్టిన షర్మిల
●ముందు ప్రజలకు ఇంధనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్



డీజిల్ కోసం రైతులు, పెట్రోల్ కోసం సాధారణ ప్రజలు గంటల కొద్ది క్యూలో పడిగాపులు కాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అత్యవసర స్థితిలో మిగతా 2లో

### 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో
# ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

**శ్రామికులే దేశ అభివృద్ధికి బలం**

●అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు
●నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి
●విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు
●విశ్వవిద్యాలయాలు పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలుగా మారాలని సీఎం చంద్రబాబు ఆదేశం
●భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సులను పునర్వ్యవస్థీకరించాలని అధికారులకు సూచన



రాష్ట్రంలో పారిశ్రామిక, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా కోర్సులను పునర్వ్యవస్థీకరిస్తున్నామని, విద్యార్థులకు ప్రపంచస్థాయి నైపుణ్యాలు మిగతా 2లో

### నేను ముందే చెప్పా.. కమర్షియల్ గ్యాస్
## ధర పెంపుపై రాహుల్ గాంధీ



⌘రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర
⌘మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ
⌘ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
⌘రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ మిగతా 2లో

# అందుకే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ వేసుకోను: ట్రంప్

●అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
●రక్షణ కోసం బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించవచ్చు కదా? అని మీడియా నుంచి ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రక్షణ కోసం బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించవచ్చు కదా? అని మీడియా నుంచి మిగతా 2లో

# సముద్ర గర్భంలో తప్ప గల్ఫ్‌లో మీకు చోటు లేదు

●ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా మొజ్తబా ఖమేనీ అమెరికాను మహా సైతానుగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పించారు.
●ఇరాన్ అణు, క్షిపణి సామర్థ్యంపై రాజీపడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంచేశారు.




ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా మొజ్తబా ఖమేనీ అమెరికాను మహా సైతానుగా అభివర్ణిస్తూ విమర్శలు గుప్పించారు. ఇరాన్ అణు, క్షిపణి సామర్థ్యంపై మిగతా 2లో

## దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీ



❖పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు.
❖కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.
❖రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. మిగతా 2లో

➢రికార్డు స్థాయిలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలు
➢రాజధానిలో వారికి చోటేలేదని కేబినెట్ సాక్షిగా స్పష్టీకరణ
➢వైఎస్ జగన్ ఇచ్చిన 50 వేల ఇళ్ల స్థలాలు రద్దు
➢సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని సరికొత్త భాష్యం
➢చంద్రబాబు సర్కారు నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహం
➢కార్మికులకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మే డే శుభాకాంక్షలు తెలిపారు.
➢ కార్మికులు.. సమాజ హితమే ధ్యేయంగా శ్రమించేవారు. దేశాభివృద్ధికి ప్రగతి రథ చక్రాలు వారు. ఆర్థిక రంగానికి వెన్నెముక లాంటి వారు.
➢పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
➢మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించిన ఆయన.. గాయపడిన వాళ్లు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

### "మన ఆలోచనలను సరిచేసుకుంటే,
# మన జీవితం మారుతుంది

**కార్మికులకు వైఎస్ జగన్ మే డే శుభాకాంక్షలు**
**పేదలపై బాబు సర్కారు కక్ష!**
**వైఎస్ జగన్ బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు**
**మన్యం ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి**

కార్మికులకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు.. సమాజ హితమే ధ్యేయంగా శ్రమించేవారు. దేశాభివృద్ధికి ప్రగతి రథ చక్రాలు వారు. ఆర్థిక రంగానికి వెన్నెముక లాంటి వారు. అభివృద్ధి వెలుగులకు జీవం పోసే కనిపించని హీరోలు నా శ్రామికులు. కార్మిక సోదరులందరికీ మే డే శు భాకాంక్షలు" అంటూ మిగతా 2లో



### చట్టం ముందు నిలబెడతాం..
## పోలీస్ అధికారులకు అంబటి వార్నింగ్



⏩కూటమి ప్రభుత్వాన్ని కూలుస్తా
⏩కడప జిల్లా వేంపల్లి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సాగిన విచారణ ముగిసింది.
⏩సీఎం చంద్రబాబుపై సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో పోలీసులు సుమారు రెండు గంటల పాటు ఆయనను ప్రశ్నించారు.

కడప జిల్లా వేంపల్లి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సాగిన విచారణ ముగిసింది. మిగతా 2లో

## అందుకే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ వేసుకోను: ట్రంప్

ఆయనకు ఓ ప్రశ్న ఎదురైంది.దానికి ఆయన వింత సమాధానమే ఇచ్చారు.నాకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించడం ఇష్టం లేదు. అది వేసుకుంటే లావుగా కనిపిస్తా అని అన్నారాయన. '' మరో 20 పౌండ్లు ఎక్కువ బరువును నేను మోయగలనో లేదో నాకైతే తెలియదు. కానీ, అలా లావుగా ఉన్నట్లు కనిపించడం మాత్రం నాకు ఇష్టం లేదు. అందుకే అది వేసుకోను.బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ వేసుకోవాలని భద్రతా సిబ్బంది కోరారు. కానీ దాన్ని వేసుకుంటే.. దుష్ట శక్తుల ముందు నేను లొంగిపోయినట్లే అవుతుంది. అది నాకు అంతగా ఇష్టం లేదు" అని ట్రంప్ చెప్పారు. ఏప్రిల్‌లో జరిగిన వైద్య పరీక్షల ప్రకారం.. 79 ఏళ్ల వయసున్న ట్రంప్ బరువు 102 కేజీలు. డైట్ విషయంలో ఓ పద్ధతీ లేకుండా అన్నీ లాగించేస్తుంటారాయన.గత రెండేళ్లలో ట్రంప్‌పై మూడుసార్లు హత్యాయత్నం జరిగింది. చివరగా.. హిల్టన్ హోటల్‌లో జరిగిన వైట్‌హౌజ్ కరస్పాండెంట్స్ అసోషియేషన్ మీటింగ్‌లో ఓ దుండగుడు కాల్పులకు దిగాడు. అయితే భద్రతా సిబ్బంది అతన్ని అడ్డుకుని.. ట్రంప్ దంపతులతో పాటు వీవీఐపీలందరినీ రక్షించగలిగారు. పిరికిపందలా పరిగెత్తడం కంటే.. ప్రజల మధ్య ధైర్యంగా కనిపించడం నాకు ముఖ్యం అని ట్రంప్ తరచూ చెబుతుంటారు.

## సముద్ర గర్భంలో తప్ప గల్ఫ్‌లో మీకు చోటు లేదు

రాజీపడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంచేశారు.ఖమేనీ పంపిన లిఖితపూర్వక ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో చదివి వినిపించారు. ఇరాన్‌కు చెందిన వ్యూహాత్మక కార్యక్రమాలపై రాజీపడబోమని, అవి జాతీయ సార్వభౌమత్వానికి కేంద్రంగా ఉంటాయని ఖమేనీ స్పష్టం చేశారు. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికన్లకు స్థానం లేదని ఆయన ప్రకటించారు.పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు చెందిన జలాలవ్యాప్తంగా ఉన్న మేము, మా పొరుగువారు ఒక ఉమ్మడి గమ్యాన్ని పంచుకుంటాము. దురాశ, దురుద్దేశంతో వేలాది కిలోమీటర్ల దూరం నుంచి వచ్చిన విదేశీయులకు సముద్రగర్భంలో తప్ప ఎక్కడా స్థానం లేదు అని ఖమేనీ పేర్కొన్నారు. ఇరాన్ సాంకేతిక, సైనిక సామర్థ్యాలు తమ జాతి ఆస్తులుగా ఆయన అభివర్ణించారు. వాటిని తమ ప్రజలే రక్షించుకుంటారని ఆయన చెప్పారు.ఇరాన్ తాజా ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించడంతో రెండు దేశాల మధ్య శాంతి చర్చల్లో పురోగతి కుంటుపడిన నేపథ్యంలో తన శత్రువులు తీవ్రంగా భయపడే ఒక కొత్త ఆయుధాన్ని అతి త్వరలో ఆవిష్కరించనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ నావికాదళ కమాండర్ షహ్రామ్ ఇరానీ గురువారం మాట్లాడుతూ తమ దేశం అతి త్వరలో తమ శత్రువులను వారి పక్కనే ఉన్న ఆయుధంతో ఎదుర్కొంటుందని, వారికి గుండెపోటు రాదని ఆశిస్తున్నాము అని హెచ్చరించారు.ఇరుపక్షాల మధ్య తీవ్రమవుతున్న వాగ్వాదాలు, కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ తాజా పరిస్థితుల్లో త్వరిత విజయంపై శత్రువుల అంచనాలను ఇరాన్ సైన్యం కొట్టివేసింది. ఇటువంటి అంచనాలు హాస్యాస్పదంగా మారాయని పేర్కొన్నది. మూడు రోజుల నుండి ఒక వారం లోపు సాధ్యమైనంత తక్కువ సమయంలో ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించవచ్చని శత్రువులు భావించారు. వారి ఈ ఊహ ఒక జోక్‌గా మారింది అని నేవీ కమాండర్ అన్నట్లు ఇరాన్ మీడియా పేర్కొన్నది.

## మందుల సరఫరా వ్యవస్థలో సమగ్ర మార్పులు తెస్తాం!

ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరతపై మీడియాలో వరుస కథనాల నేపథ్యంలో మంత్రి సచివాలయంలో అత్యవసర సమీక్ష చేపట్టారు. మందుల లభ్యత, వినియోగంపై వైద్యులు, ఫార్మసిస్టుల మధ్య సమన్వయాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు. మందుల కొనుగోళ్లు, ఆసుపత్రులకు పంపిణీ, రోగులకు అందించే ప్రక్రియను ప్రత్యేక ఏజెన్సీ ద్వారా పునఃసమీక్ష చేయిస్తామని మంత్రి చెప్పారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద వినియోగించే మందుల సరఫరాలో జాప్యం నివారణకు జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయాల ద్వారా కాకుండా నేరుగా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి ఆస్పత్రులకు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నేను ముందే చెప్పా.. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుపై రాహుల్ గాంధీ

దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు శుక్రవారం రూ.993 మేర పెరగడంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. త్వరలో పెట్రోల్, డీజిల్ వంతు వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల తరువాత ధరాభారం పెరుగుతుందని తాను ముందే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ఎలక్షన్ బిల్లు అని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్టు పెట్టారు.కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర మునుపెన్నడూ చూడని స్థాయిలో ఒక్కసారిగా పెరిగాయని రాహుల్ గాంధీ విమర్శించారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ రూ.1380ల మేర ధర పెరిగిందని అన్నారు. కేవలం మూడు నెలల్లోనే ధర 81 శాతం మేర పెరిగిందని వివరించారు. ఎన్నికల తరువాత ఇలా జరుగుతుందని తాను ముందే చెప్పానని గుర్తు చేశారు.'టీ స్టాల్స్, ధాబాలు, బేకరీ, స్వీట్ షాపులు.. ఇలా అందరిపైనా భారం పెరిగింది. చివరకు మీ ఆహార ఖర్చులపైనా ప్రభావం పడుతుంది. మొదట ఎల్‌పీజీ గ్యాస్ వంతు.. ఆ తరువాత పెట్రోల్–డీజిల్ ధరల వంతు వస్తుంది' అని అన్నారు.ఎన్నికలు ముగిశాక దేశంలో పెట్రోల్ ధరలు పెరుగుతాయని రాహుల్ గాంధీ మంగళవారం పేర్కొన్నారు. 'అలర్ట్‌గా ఉండండి.. ఎన్నికల వల్ల కలిగిన ఉపశమనం ఇక ముగిసినట్టే. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు మోదీ ప్రభుత్వం లాభాలను దండుకుంది. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి ధరాభారాన్ని ప్రజలపై పెడుతుంది' అని రాహుల్ అప్పట్లో విమర్శించారువాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్–టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

## దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీ

కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటవురట్ల మండలం సుంకుపురు గ్రామంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా అమ్మవారిని అనిత దర్శించుకున్నారు.ఆపై హోం మంత్రి మాట్లాడుతూ... అంకితభావం, కృషితో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక సోదర సోదరీమణులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని అన్నారు. రెండోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా తనకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని హోం మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రామచంద్రపురం గ్రామంలో కోటి 16 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. 2014 –19 సమయంలో పందూర్ బ్రిడ్జిని శంకుస్థాపన చేస్తే... మరలా ఎన్డీఏ ప్రభుత్వంలోనే బ్రిడ్జి పనులు పూర్తి చేశామని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో చీ=జు+ూ రూ.40 కోట్లు, ఆర్ అండ్ బి నుంచి 40 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేసినట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పరిశ్రమల రాకతో పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని, కోటవురట్ల మండలంలో కూడా పరిశ్రమలు తీసుకొస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## చట్టం ముందు నిలబెడతాం.. పోలీస్ అధికారులకు అంబటి వార్నింగ్

సీఎం చంద్రబాబుపై సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో పోలీసులు సుమారు రెండు గంటల పాటు ఆయనను ప్రశ్నించారు. విచారణ అనంతరం స్టేషన్ బయట అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ తనపై జరిగిన విచారణ తీరును వివరించారు. ఒకే అంశాన్ని సాకుగా చూపి రాష్ట్రవ్యాప్తంగా చట్టవిరుద్ధంగా 36 కేసులు నమోదు చేయడం ఏంటని అంబటి ప్రశ్నించారు.ప్రస్తుత ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని అంబటి రాంబాబు మండిపడ్డారు. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. తాము వైఎస్సార్ వారసులమని, ఇలాంటి బెదిరింపులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో మళ్లీ జగన్ ప్రభుత్వమే వస్తుందని అంబటి ధీమా వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారుల జాబితా తమ వద్ద ఉందని, సమయం వచ్చినప్పుడు వారందరినీ చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యల కేసు విషయంలో కడప జిల్లా వేంపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్తూ ఇడుపులపాయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ కు ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్( ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకూ తన పోరాటం ఆగదని ప్రతిజ్ఞ చేశారు. ఎన్నికుట్రలు, దాడులు, కేసులు, జైళ్లు ఎదురైనా ధైర్యంగా పోరాటం చేస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం

జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు 'శ్రమ శక్తి' పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ... ఎండ, వానల నుంచి రక్షణ కల్పించేలా అన్ని వసతులతో ఈ లేబర్ అడ్డాలను నిర్మిస్తామని తెలిపారు. ఇవి కేవలం కార్మికులు సేద తీరే షెల్టర్లుగానే కాకుండా, వారి నైపుణ్యాన్ని పెంచే 'స్కిల్ డెవలప్‌మెంట్' కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని వివరించారు. ఆధునిక పనిముట్లు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 62.47 లక్షల మందికి ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామని, గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వివరించారు. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని, దీనిని భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 263 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని తెలిపారు. నిర్మాణ రంగ కార్మికుడి వివాహానికి రూ.25 వేలు, ప్రసూతి సాయంగా రూ.20 వేలు, సాధారణ మరణానికి రూ.60 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల సౌకర్యార్థం అచ్యుతాపురం, గుంటూరు, శ్రీసిటీ, కర్నూలుతో పాటు రాజధాని అమరావతిలోనూ కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే, నవ్వే పరిస్థితి లేదని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రానికి మరో స్వాతంత్ర్యం వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన మాట కోసం గత 22 నెలలుగా నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. "నా నిబద్ధత ప్రజలతోనే. ఎమ్మెల్యేల తరఫున నేను ఉండను, ప్రజల పక్షానే ఉంటాను. వారి పనితీరును ప్రజల సమక్షంలోనే సమీక్షిస్తాను" అని తేల్చిచెప్పారు. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులతో కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తన ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు కృష్ణా జిల్లా పమిడిముక్కల వేదికగా సీఎం చంద్రబాబు భారీ ఊరటనిచ్చే ప్రకటన చేశారు.విద్యుత్ ఛార్జీల పెరుగుదలపై ఆందోళన చెందుతున్న సామాన్యులకు ఆయన భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల వరకు ఒక్క పైసా కూడా ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలపై అదనపు భార పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో జరిగిన లోపాలను ఎత్తిచూపుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరిచారని చంద్రబాబు మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం వల్ల భారమైన 'ట్రూఅప్' ఛార్జీల నుంచి ప్రజలకు విముక్తి కలిగిస్తూ, తమ ప్రభుత్వం వాటిని 'ట్రూడౌన్' చేసిందని, తద్వారా వినియోగదారులకు లబ్ధి చేకూరిందని చంద్రబాబు తెలిపారు.రాష్ట్ర విద్యుత్ రంగాన్ని మళ్లీ గాడిన పెట్టడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు . గత పాలకుల విధానాల వల్ల విద్యుత్ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయాయని, తాము అధికారంలోకి వచ్చాక సంస్కరణల ద్వారా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ పాలన సాగుతుందని, విద్యుత్ ఛార్జీల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కలలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబుమేడేను పురస్కరించుకుని కార్మికులు, యాజమాన్యాలకు ప్రభుత్వం పురస్కారాల అందజేతఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు మేడే పురస్కారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుశ్రమ శక్తి పురస్కారాలను అందించి సత్కరించిన సీఎం చంద్రబాబు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ....మీ ఉత్సాహం, సంతోషం చూస్తోంటే నాకు చాలా సంతోషంగా ఉంది. రెండేళ్లకు మునుపు మనం ఎక్కడా ఈ విధంగా సరదాగా కూర్చునే పరిస్థితి, నవ్వే పరిస్థితి లేదురాజకీయ నాయకులు బయట తిరిగే పరిస్థితి లేదు. ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదినేను, పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోదీ ముగ్గురం కలిసి ఒకే హామీ ఇచ్చాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని చెప్పాం. ఆ మాట కోసం 22 నెలలుగా పని చేస్తున్నాం.ప్రతీ రోజు, ప్రతీ గంట లెక్కపెట్టుకుని తప్పు జరగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నాం. 1వ తేదీ రాగానే గుర్తొచ్చేది పేదల సేవలో కార్యక్రమం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా ఎన్డీఏ కార్యకర్తలు కూడా సేవా భావంతో మీ వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారు.కష్టజీవులు...మేడే అనగానే గుర్తొచ్చేది కార్మికులు. ఎన్టీఆర్‌కు జన్మనిచ్చిన ప్రాంతం ఇది. టీడీపీ జెండాలో చక్రం, నాగలి గుర్తులు పెట్టారు...పేదల కోసం ఇల్లు గుర్తు కూడా పెట్టారు పసుపు శుభం... ఏ వ్యక్తి ఏ కార్యక్రమం చేయాలన్నా పసుపు లేకుండా కార్యక్రమం జరగదు. దూరదృష్టి కలిగిన నాయకుడు ఎన్టీఆర్. కార్మిక దినోత్సవం సందర్భంగా కష్టజీవులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నాను. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా పింఛన్లు అందిస్తున్నాం. రూ.63 వేల కోట్లకు పైగా పింఛన్లకు 22 నెలల్లో ఖర్చు చేశాం. ప్రతీ నెలా రూ.2,700 కోట్లు సిద్ధంగా ఉంచుతున్నాం.దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతోన్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వందీన్ని భారంగా ఆలోచించడం లేదు...బాధ్యతగా ఆలోచిస్తున్నా. పేదలకు ఈ కార్యక్రమం వెసులుబాటు కల్పిస్తుంది.కార్మికుల త్యాగమే సమాజ ప్రగతికి పునాది అని చెప్పుకొచ్చారు. శ్రమ జీవుల శ్రమే నాగరికత నిర్మాణానికి మూలమని, కార్మికుల జీవితమే అభివృద్ధి చరిత్రకు సాక్ష్యమని సీఎం వ్యాఖ్యా నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు.

## "మన ఆలోచనలను సరిచేసుకుంటే, మన జీవితం మారుతుంది

వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించిన ఆయన.. గాయపడిన వాళ్లు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "సీతంపేట ఘాట్ రోడ్‌లో ఆటో లోయలో పడి నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. శుభకార్యానికి వెళ్ళి వస్తున్న వారు ఈ ప్రమాదంలో మృతి చెందడం అత్యంత విషాదకరం. మరి కొందరు గాయపడటం ఆందోళన కలిగిస్తోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ఓ సందేశం విడుదల చేశారు.పార్వతీపురం మన్యం జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో ఓ ఆటో బొబ్బిలి నుంచి పార్వతీపురం వెళ్తుండగా.. పాలకొండ-సీతంపేట రూట్‌లోని ఘాట్ రోడ్డులో అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మరణించారు. మృతులను సీతంపేట ఏజెన్సీకి చెందిన రమణ(ఆటో డ్రైవర్), ప్రయాణికులు లక్ష్మి, శాంతి, శ్రావణిలుగా గుర్తించారు. ఐదుగురు చిన్నారులు సహా తొమ్మిదిమందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులకు పాలకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందుతోంది.రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు. "మన ఆలోచనలను సరిచేసుకుంటే, మన జీవితం మారుతుంది. ఇదే గౌతమ బుద్ధుడు ప్రపంచానికి అందించిన సందేశం. ఆ మహనీయుడు చెప్పిన మాటలు నేటికీ ఆచరణీయం. గౌతమ బుద్ధుడి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బుద్ధపూర్ణిమ శుభాకాంక్షలు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.సామాజిక సమతూకం.. స్థానికులకు ప్రాధాన్యం.. మహిళా సాధికారత.. పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ రాజధాని అమరావతిలో పేదలకు వైఎస్ జగన్ ఇచ్చిన ఇళ్ల స్థలాలను చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పూరితంగా రద్దు చేసింది. తద్వారా పేదలకు రాజధానిలో ఉండే అర్హత లేదని తేల్చి చెప్పింది. రాజధాని అంటే కొంత మందికి మాత్రమే సొంతమని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా పేదలకు కేటాయించిన భూమిని వెనక్కు తీసుకునేందుకు గురువారం కేబినెట్ పచ్చ జెండా ఊపింది. పేదలకు కేటాయించిన భూములు రెవెన్యూ శాఖ నుంచి తిరిగి సీఆర్‌డీఏకి అప్పగించాలని నిర్ణయించింది.ఆర్‌ఎఫ్––5లో పేదల ఇళ్ల స్థలాల కోసం 09––05––2023న జారీ చేసిన జీవో 59 ద్వారా రెవెన్యూ శాఖ చేసిన కేటాయింపులు సీఆర్డీఏ తీర్మానం మేరకు రద్దు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఓ వైపు పేదల గూటి కలలను కూల్చి వేస్తూ.. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన పట్టణాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం కోసం మాత్రం కారుచౌకగా భూ కేటాయింపులు చేసింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని ప్రాంతం కేవలం బడా బాబులకే సొంతమనే రీతిలో వ్యవహరిస్తూ పేదలను గెంటేసేలా నిర్ణయం తీసుకుంటున్నారనేందుకు సర్కారు తాజా నిర్ణయమే తార్కాణమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.ప్రత్యామ్నాయంగా కనీసం వారికి ఇళ్ల స్థలాలు ఎక్కడిస్తారో కూడా చెప్పకుండా ఏకపక్షంగా వ్యవహరించడం విస్మయం కలిగిస్తోందంటున్నారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని సర్కారు సరికొత్త భాష్యం చెప్పడం దారుణమంటున్నారు. రాజధాని సహా రాష్ట్రంలో ఎక్కడా పేదలకు ఒక్క గజం కూడా భూమి ఇవ్వని చంద్రబాబు.. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను సైతం రద్దు చేయడం గమనార్హం. రాజధానిలో బడుగు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 900 ఎకరాలతో ఆర్––5 జోన్‌ను ఏర్పాటు చేసింది. అందులో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 50 వేల మందికిపైగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. దానిని భారీ లేవుట్‌గా అభివృద్ధి చేశారు. అక్క చెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం 31.19 లక్షల మందికి ఇళ్ల పట్టాలను ఇచ్చింది. సంపద సృష్టిస్తూ.. విలువైన ఆస్తిని మహిళల చేతికి అందించింది. పేదల ఇళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 78 వేల ఎకరాలకుపైగా భూమిని సేకరించింది. ఏకంగా 17 వేలకుపైగా కాలనీలు రూపుదిద్దుకున్నాయి. 19 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఒకేసారి వందల ఇళ్ల నిర్మాణంతో ఆయా చోట్ల కొత్త గ్రామాలే ఆవిష్కృతమయ్యాయి. ఇందులో భాగంగానే రాజధాని ప్రాంతంలో పేదలకు సైతం చోటు ఉండాలని, సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆర్ 5 జోన్‌ను ప్రకటిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులకే ప్రాధాన్యమా?

ప్రజా అవసరాలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల కోసం మాట్లాడటం, వారి ప్రయోజనాలే ముఖ్యంగా పని చేయడం, వారి కోసమే ప్రత్యేకంగా డీజిల్ సరఫరా కోరడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఇదేనా ఈ ప్రభుత్వ ధోరణి? అని షర్మిల నిలదీశారు. రైతు కన్నా కాంట్రాక్టర్ ముఖ్యమా? అని, ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులే ప్రాధాన్యమా? అని వ్యాఖ్యానించారు. ఇది పాలన కాదని, పూర్తిగా ప్రాధాన్యతల వైఫల్యమని మండిపడ్డారు. ముందుగా రైతులకు, సాధారణ ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా సాగేలా చూడాలన్నారు. ఆ తరువాతే కాంట్రాక్టర్లకు ప్రత్యేక సదుపాయాలపై మాట్లాడాలని సూచించారు. ప్రజలు ఎలా పోతే ఏంటని, తమకు కాంట్రాక్టర్లే ముఖ్యం అనుకుంటే, ప్రజల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని వైఎస్ షర్మిల హెచ్చరించారు.రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఇంధన కొరతతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోందని ఆమె ఆరోపించారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. "డీజిల్ కోసం రైతులు, పెట్రోల్ కోసం సాధారణ ప్రజలు గంటల తరబడి క్యూలలో పడిగాపులు కాస్తున్నారు. ఇలాంటి అత్యవసర స్థితిలో ప్రజా అవసరాలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, కాంట్రాక్టర్ల గురించి మాట్లాడటం ఏంటి?" అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల కోసమే ప్రత్యేకంగా డీజిల్ సరఫరా చేయాలని కోరడం ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు."రైతు కన్నా కాంట్రాక్టర్ ముఖ్యమా? ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులే ప్రాధాన్యమా? ఇది పాలన కాదు.. పూర్తిగా ప్రాధాన్యతల వైఫల్యం" అని షర్మిల దుయ్యబట్టారు. ముందుగా రైతులకు, సాధారణ ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా జరిగేలా చూడాలని, ఆ తర్వాతే కాంట్రాక్టర్ల గురించి ఆలోచించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా కాంట్రాక్టర్లకే ప్రాధాన్యమిస్తే, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని షర్మిల హెచ్చరించారు.కఠినమైన చర్యల ద్వారా ఉగ్రవాదంపై చిత్తశుద్ధిని ఇప్పటికే నిరూపించుకు ందన్నారు. ఇందుకు 'ఆపరేషన్ సింధూర్'ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ కీలక ఉపన్యాసం చేశారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్న ప్రభుత్వ కఠిన వైఖరిని ఆయన నొక్కిచెప్పారు. ఉగ్రవాదం అనేది వక్రీకరించిన, వికృత మనస్తత్వం నుంచి పుడుతుందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. దానికి మతం రంగు పులమడం, నక్సలిజం లాంటి హింసాత్మక భావ జాలంతో ముడిపెట్టి సమరి?థంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. పాకిస్తాన్ తీరుపై ఆయన పరోక్షంగా మండిపడ్డారు.

## 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం

అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణలను ముఖ్యమంత్రికి వివరించారు.ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు పాఠ్యాంశాలను మార్పు చేయడంతో పాటు, విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు కూడా అందిస్తున్నామని లోకేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్‌సీఈఆర్టీ సహకారంతో ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా పాఠ్యాంశాలను తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. బోధనా పద్ధతులపై అధ్యయనం చేసేందుకు అత్యుత్తమ ఉపాధ్యాయులను ఫిన్‌లాండ్ వంటి దేశాలకు పంపుతున్నామని వివరించారు. 'టీచర్–స్టూడెంట్–అవుట్‌కమ్' అనే విధానంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. 'బడి కోసం' కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాలేజీ పనివేళలు పెంచి, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా శిక్షణ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు.మంత్రి లోకేష్ వివరణ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్ అవసరాలను ముందుగా అంచనా వేసి, అందుకు తగిన కోర్సులను రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలుగా కాకుండా పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు కేంద్రాలుగా మారాలని ఆకాంక్షించారు. గేమ్ ఛేంజర్‌లుగా మారనున్న లాజిస్టిక్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో కొత్త కోర్సులు రావాల్సిన అవసరం ఉందన్నారు. క్వాంటం టెక్నాలజీపై రాష్ట్రంలో మొదటి కోర్సును ప్రారంభించినందుకు ఆంధ్రా యూనివర్సిటీని అభినందించారు .ప్రపంచంలోని టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని, ప్రతి యూనివర్సిటీకి ఒక పారిశ్రామిక సంస్థ అనుసంధానమై ఉండాలని సీఎం స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో జర్మన్ సహా ఇతర విదేశీ భాషల్లో శిక్షణ కోసం ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్రంలోని యువత నైపుణ్య స్థాయిని అంచనా వేసేందుకు 'ర్యాండమ్ స్కిల్ ఆడిట్' నిర్వహించాలని సీఎం ఆదేశించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకు ప్రముఖ కంపెనీలతో అనుసంధానం కావాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమన్నారు. గత 22 నెలల్లో వివిధ మార్గాల ద్వారా 7 లక్షల మందికి ఉపాధి లభించిందని, ఈ వివరాలన్నింటినీ 'నైపుణ్యం' అనే సమీకృత పోర్టల్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## 'అద్భుతం అంటూ నమ్మించి.. ఇలా దోచుకుంటున్నారు'

ఆరోపణలు చేశారు. సెక్రటేరియట్ బిల్డింగ్ అద్దాల కోసం రూ. 2400 కోట్లు కేటాయించడమేంటని సజ్జల ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల కోసం డబ్బులు లేవంటున్నారని, కానీ భవనాల కోసం ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు.అమరావతి భవన నిర్మాణాలను తన సంపద సృష్టికి చంద్రబాబు వాడుకోవాలనుకుంటున్నారని ఆరోపించారు. కృష్ణా నదిలా చంద్రబాబు భ్రమరాతికి నిధులు పారుతూనే ఉంటాయని ఎద్దేవా చేశారు. ప్రజలకు పని కొచ్చే పనులపై కేబినెట్ ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేదన్నారు. కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయన్నారు.మెడికల్ కాలేజీలకు డబ్బులు లేవని ప్రైవేటుకు అప్పగించారని విమర్శించారు. దోచుకోవడానికి అవకాశం ఇచ్చిన వాళ్లు మంచి వాళ్లు అని చంద్రబాబు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు మరింత దశకు చేరుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబుది దాపరికం లేని బహిరంగ దోపిడీ అంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. అమరావతిలో చిన్న చిన్న పనులకు వందల కోట్లు ఖర్చు చేయడం బహిరంగ దోపిడీకి నిదర్శమన్నారు. తన సంపద సృష్టికోసమే అమరావతినే చంద్రబాబు వాడుకుంటున్నారని విమర్శించారు. శుక్రవారం, మే 1వ తేదీ తాడేపల్లి నుంచి మాట్లాడిన సజ్జల.. ప్రజల సొమ్మును చంద్రబాబు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ట్విన్ టవర్స్ పేరుతో మరో రూ. 12 వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. కేవలం అసెంబ్లీ సచివాలయం భవనాల అద్దాల కోసం రూ. 3 వ వేల కోట్లు ఖర్చా?, చిన్న చిన్న పనులకే వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. టెండర్లకు కేబినెట్ ఆమోదం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. కేబినెట్ ఎప్పుడు జరిగినా ప్రజలకు పనికొచ్చే నిర్ణయాలు ఉండవు. భూముల కేటాయింపులు, రాజధాని నిధులపైనే నిర్ణయాలు ఉంటున్నాయి. అమరావతిని తన సంపద సృష్టికోసం వాడుకుంటున్నారు. తనకు కావాల్సిన వాళ్లు లే ఔట్లకు అనుమతులు ఇస్తున్నారు. అమరావతి అద్భుత నగరం కాబోతుందని నమ్మిస్తున్నారు. చంద్రబాబు హయాంలోనే దళారీ వ్యవస్థ మొదలైంది. ఇప్పుడు బాబు హయాంలో దళారీ వ్యవస్థ తారాస్థాయికి చేరింది. ఈ దుబారా ఖర్చు తప్పితే ఇప్పటివరకూ రైతులకు మద్దతు ధర లేదు' అని విమర్శించారు. రూ.7,820 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల చేస్తారని.. మరికొన్ని జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లను తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రూ.80 కోట్లకు పైగా జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్నదని.. రూ.85 వేల కోట్ల రైల్వే పనులు సైతం నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ఫేజ్ 2 విస్తరణ పనులు కొనసాగుతున్నాయని.. కొంత భూ సేకరణ చేయాల్సి ఉన్నదని తెలిపారు. సమ్మక్క–సారలమ్మ గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభం అవుతాయని.. తార్నాకలో నేషనల్ సైన్స్ సెంటర్ నిర్మాణంలో ఉన్నదని పేర్కొన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ రింగ్ రోడ్డుకు సంబంధించి పనులు కేబినెట్ అనుమతి అవ్వగానే ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. జహీరాబాద్‌లో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభిస్తారని.. లక్ష 52 వేల మందికి ఉద్యోగాలు రావాలనేదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.జహీరాబాద్ ప్రజలకు పరోక్షంగా 10 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జహీరాబాద్ బిల్డింగ్ నిర్మాణం కోసం రూ.1,695 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అలాగే.. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు అవుతున్నదని తెలిపారు. ఎన్నికల సమయంలో పీఎం మిత్ర మెగా కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ నిర్మిస్తామని ప్రధాని మాట ఇచ్చారని.. అదీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 2030 నాటికి 9 లక్షల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

# అంగనవాడి టీచర్స్ ఘనంగా సన్మానం






**వెల్దుర్తి, మే 01,(సీమ కిరణం న్యూస్) :** వెల్దుర్తి మండలం లో ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర మండల అధ్యక్షుడు కే ఏసయ్య ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణంలో 5వ అంగన్వాడి కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ ఈదమ్మ ఏప్రిల్ 30 తేదీన రిటైర్డ్ అయిన సందర్భంగా మే డే రోజు ఏఐటీయూసీ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది మండల ప్రధాన కార్యదర్శి మాధవస్వామి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ ఈదమ్మ సేవలు విలువ కట్టలేనివి. తన తోటి టీచర్ల ఏదైనా సమస్య వస్తే తన సమస్యగా భావించి సమస్య తీర్చడానికి ప్రయత్నించేది ఇలాంటివారు మిగతా టీచర్స్ కి ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడు నారు వీరు సేవలు ఈరోజుతో ప్రభుత్వానికి ముగిసిన ఇకనుంచి పూర్తిస్థాయిలో యూనియన్ లో పాల్గొని సమస్యలపై పోరాడాలని ఈదమ్మ టీచర్ని కోరడమైనది. ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నవారు ఏఐటియుసి సీనియర్ నాయకులు హరి ప్రసాద్ కోకిల నాగరాజు జి నాగమద్దయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి సుధాకర్ చంద్రశేఖర అప్ప మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు

# డోన్‌లో స్త్రీలకు ప్రత్యేక ప్రార్థనా సమావేశం






**డోన్ టౌన్,మే 1,(సీమ కిరణం న్యూస్):** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో క్రిస్టియన్ మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్త్రీల కోసం ప్రత్యేక ప్రార్థనా సమావేశం నిర్వహించారు. తారకరామ్ నగర్ ప్రాంతంలోని మగ్రే ప్రార్థన మందిరంలో, క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది.అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చిట్టెం ఆదాం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నందికొట్కూరు నుండి సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సందేశాలు, ప్రత్యేక ప్రార్థనలు, భక్తి గీతాలతో భక్తి పరవశ వాతావరణం నెలకొంది. డోన్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి విశ్వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రవికుమార్, ఇమామ్ భాష, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంకల్పం
# ఫలితం ఇంటి వద్దకే పెన్షన్ సేవలు




**యాడికి, మే 1 (సీమ కిరణం న్యూస్):** పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అర్హుడికి సమయానికి ఆర్థిక సహాయం అందించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ తెలిపారు. యాడికి గ్రామంలోని చౌడేశ్వరి కాలనీ, హాస్పిటల్ కాలనీలలో ఈరోజు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేయడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహాయం నేరుగా తమ చేతికి అందడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ జీవితాల్లో ఇది ఒక పెద్ద ఆదరణగా మారిందన్నారు. లబ్ధిదారుల ముఖాల్లో కనిపించిన ఆనందం తనకు మరింత సేవ చేయాలనే ప్రేరణనిచ్చిందని ఆదినారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని, ముఖ్యంగా ఎన్టీఆర్ పెన్షన్ పథకం పేదల జీవనోపాధికి అండగా నిలుస్తోందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం ప్రతి అర్హుడికి ఆలస్యం లేకుండా పెన్షన్ అందించడమే కాకుండా, పారదర్శకంగా పంపిణీ చేసే విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దకే సేవలు అందించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబం సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. పేదల జీవితాల్లో మార్పుతీసుకురావడమే మా ధ్యేయం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సేవలో తాను ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని, అవసరమైతే మరింతగా గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పద వతరగతి పరీక్షల్లో 97 శాతం ఉత్తీర్ణతతో
# వెల్దుర్తి బాలికల బీసీ హాస్టల్ విజయ భేరి



సుమనశ్రీ 567



అశ్విని 566



సురేఖ 561



మనీషా 555

**వెల్దుర్తి మే 01,( సీమకిరణం న్యూస్ ) :** వెల్దుర్తి మండలంకర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహంలో ఎక్కువ శాతం రైతులు రైతు కూలీల పిల్లలు చదువుకుంటున్న సంగతి తెలిసిందే. ఆణిముత్యాలుగా వెలశారు 10వ తరగతి విద్యార్థులు సుమన శ్రీ 567, అశ్విని 566, సురేఖ 561, మనిషా 555, ఉత్తీర్ణత సాధించారు తల్లి తండ్రుల కష్టం అర్థం చేసుకుని, ఉపాధ్యాయుల బోధనను చక్కగా అర్థం చేసుకుని శ్రద్ధగా చదివిన విద్యార్థినీలు 97% శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఐదువందల మార్కులు సాధించిన వారు పదహైదు మంది, ఎనభై నాలుగు మంది ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించారు. పదమూడు మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు .విద్యార్థినీలకు అన్ని వసతులు కల్పిస్తు బాలికల బీసీ హాస్టల్ అధికారిణి గిరిజా దేవి వారి విజయానికి మొదటి నుండి కృషి చేస్తుంది. అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రావతి, మరియు ఉపాధ్యాయినీలు విద్యార్థినీలకు చక్కని భోధన అందజేసి వారి విజయానికి అలుపెరుగని కృషి చేశారు. హాస్టల్ ట్యూటర్స్ కూడా వారికి చక్కగా చదివించి మార్కులు సాధించేలా కృషి చేశారు.వెల్దర్తి బీసీ బాలికల వసతి గృహం రాష్ట్రంలోనే అత్యున్నత బాలికల వసతి గృహంగా పేరు తెచ్చుకుంది ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క రికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు విద్యార్థినిల తల్లిదండ్రులు మరియు ప్రజాసంఘాలు తెలియజేసుకుంటున్నారు.

# మే డే ఘనంగా జరుపుకున్న కార్మికులు







**వెల్దుర్తి,మే 01, (సీమ కిరణం న్యూస్ ) :** వెల్దుర్తి మండలం లోఅంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా వెల్దుర్తి మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వెల్దుర్తి ఏఐటీయూసీ మండల సమితి పిలుపుతో కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బి మాధవ్ స్వామి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఏఐటీయూసీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీ పాత బస్టాండు సర్కిల్, కొత్త బస్టాండ్ సర్కిల్ మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు కొనసాగింది కార్మికులు నినాదాలతో ముందుకు సాగుతూ కార్మిక హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు పాత బస్టాండ్ సర్కిల్ ఆటో స్టాండ్ స్తూపం సీనియర్ నాయకుడు హరిప్రసాద్ జి నాగమద్దయ్య జండా ఆవిష్కరణ చేశారు. చిన్న వ్యాపారస్తుల స్తూపం దగ్గర కె రామాంజనేయులు అనిల్ జెండా ఆవిష్కరణ చేశారు తర్వాత మార్కెట్ హమాలి స్తూపం దగ్గర చాంద్ భాషా. బి నాగరాజు జండా ఆవిష్కరణ చేసినారు తర్వాత మ్యాజిక్ ఆటో యూనియన్ స్తూపం దగ్గర జి ఎర్రమల.శివ జెండా ఆవిష్కరణ చేసినారు తర్వాత మినీ ఆటో స్టాండ్ స్తూపం దగ్గర రామకృష్ణ.బాలరాజు జెండా ఆవిష్కరణ చేసినారు తర్వాత రత్నపల్లి స్టాండ్ స్తూపం దగ్గర అబ్దుల్లా. కరుణాకర్ జెండా ఆవిష్కరణ చేసినారు కొత్త బస్టాండ్ సర్కిల్ భవన నిర్మాణ కార్మికుల సంఘం స్తూపం దగ్గర జి చిన్న మాధులు యేసయ్య ఆవిష్కరణ చేసినాడు మ్యాజిక్ యూనియన్ ఆటో స్టాండ్ స్తూపం దగ్గర ఆర్ దేవరాజు జెండా ఆవిష్కరణ చేసినాడు చివరిగా ఏఐటీయూసీ కార్యాలయం దగ్గర అంగన్వాడి టీచర్ ఈదమ్మ వరలక్ష్మి జెండా ఆవిష్కరణ చేసినారు అనంతరం 140వ మే డే సందర్భంగా సీనియర్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం పోరాటాలు కొనసాగుతాయని, కార్మిక హక్కులను కాపాడేందుకు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి, ఏఐటీయూసీ , నాయకులు సుధాకర్ పామయ్య చంద్రశేఖర అప్ప అంజి దేవరాజ్ కర్నూల్ ఆటో స్టాండ్ కోడుమూరు లద్దగిరి అలుగుండు మినీ ఆటో స్టాండ్ రత్నపల్లె బోయినపల్లి నర్సాపురం పుల్లగుమ్మి చెరుకులపాడు క్రిష్ణగిరి మొదలగు ఆటో స్టాండ్ కార్మికులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.

# వెల్దుర్తిలో ఘనంగా బొమ్మన శివశంకర్ రెడ్డి జయంతి వేడుకలు



**వెల్దుర్తి, మే 01, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తిలో టీడీపీ సీనియర్ నాయకుడు బొమ్మన శివశంకర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి జీవితాంతం అంకితభావంతో సేవలందించిన టీడీపీ సీనియర్ నాయకుడు కీ.శే. బొమ్మన శివశంకర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. జయంతి కార్యక్రమం సందర్భంగా కార్యాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకలకు మరింత వైభవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బొమ్మన శివశంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొద్దిసేపు మౌనం పాటించారు. పలువురు నాయకులు ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల టీడీపీ అధ్యక్షుడు టి. బలరాం గౌడ్, వెల్దుర్తి సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ, బొమ్మన శివశంకర్ రెడ్డి వెల్దుర్తిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన మహానాయకుడని కొనియాడారు. ఆయన నిబద్ధత, నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పార్టీ కోసం చేసిన ఆయన త్యాగాలు, సేవలు ఎన్నటికీ మరవలేనివని, ఆయన స్ఫూర్తితోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వెల్దుర్తిలో తెలుగుదేశం పార్టీకి భారీ విజయాన్ని అందించేందుకు ప్రతి కార్యకర్త ఏకతాటిపైకి వచ్చి శ్రమించాలని వారు స్పష్టం చేశారు. గతంలో ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామలకోట ఆచారి, పుల్లగుమ్మి వెంకటేష్ రెడ్డి, బొమ్మన శేఖర్ రెడ్డి, రామలకోట రామస్వామి, వీరభద్రుడు, సూదేపల్లి రామచంద్రుడు, నరసాపురం ధనుంజయ్ గౌడ్, ఉస్మాన్, రాఘవేంద్ర గౌడ్, నరేష్, రాంబాబు, శ్రీరామ్, సూరి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి పనులను వేగవంతం చేయాలి

## నిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి మే 01(సీమకిరణం న్యూస్) :** జిల్లాలో అమలవుతున్న 'జలధార - జలహారతి' కార్యక్రమ పనులను వేగవంతం చేస్తూ, ప్రతీ పనిని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 1,915 పనులకు అనుమతులు మంజూరు చేసామని తెలిపారు. వీటిలో ఇప్పటికే 810 పనులు గ్రౌండ్ అయ్యాయని, ఇంకా ప్రారంభం కాని మిగిలిన పనులను కూడా తక్షణమే గ్రౌండ్ చేసి, వాటి పురోగతిని నిరంతరం నివేదించడం ప్రధాన లక్ష్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటివరకు ఫీల్డ్ విజిట్ చేయని 24,640 పనులలో సుమారు 11,000 పనులు పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన పనుల విషయంలో అవసరమైన వాటిని తక్షణం ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అవసరం లేని పనులను 'నాట్ రిక్వైర్డ్'గా గుర్తించాలని సూచించారు. ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే కలెక్టర్ల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని పనుల పురోగతిపై స్పష్టమైన నివేదికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అమలులో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సూర్యనారాయణ, భూగర్భ జల అధికారి రఘురాం, ఇరిగేషన్ ఎస్ఈ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 100 కొంటే 400 షేర్లు ఫ్రీ.. లక్షను రూ.10 లక్షలు చేసే స్టాక్.. ఇన్వెస్టర్లకు బంపర్ ఆఫర్..

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు వేదాంత లిమిటెడ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. త్వరలోనే ఈ కంపెనీ




5 స్వతంత్ర సంస్థలుగా విడిపోనుంది. ఈ డీమెర్జర్ ప్రక్రియకు సంబంధించి రికార్డు తేదీ ఖరారు కావడంతో ఒక్కసారిగా వేదాంత షేరు ధర ఆకాశాన్ని తాకింది. అసలు ఈ విభజన వల్ల ఇన్వెస్టర్లకు వచ్చే లాభమేంటి? ఏప్రిల్ 29 లోపు షేర్లు కొంటే కలిగే ప్రయోజనాలేంటి? అనే విషయాలు తెలుసుకుందాం.. మైనింగ్ దిగ్గజం వేదాంత లిమిటెడ్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని పునర్వ్యవస్థీకరించే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. డీమెర్జర్ ప్రక్రియకు సంబంధించి కంపెనీ కీలకమైన రికార్డు తేదీని ప్రకటించడంతో, మంగళవారం స్టాక్ మార్కెట్లో ఈ షేరు ఒక్కసారిగా జూలు విదిల్చింది. ట్రేడింగ్ సెషన్‌లో ఈ స్టాక్ రూ.794.90 వద్ద తన జీవితకాల గరిష్ట స్థాయిని తాకి సరికొత్త రికార్డు సృష్టించింది. వేదాంత డీమెర్జర్ కోసం రికార్డు తేదీని 2026 మే 1గా నిర్ణయించారు. అయితే మే 1న మార్కెట్ సెలవు ఉన్నందున, డీమెర్జర్ ప్రయోజనాలు పొందాలనుకునే ఇన్వెస్టర్లు ఏప్రిల్ 29లోపు షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

### ఒక షేరుకు 4 కొత్త షేర్లు

ఈ డీమెర్జర్ ప్లాన్ ప్రకారం.. వేదాంత లిమిటెడ్ ఐదు విభిన్న కంపెనీలుగా విడిపోనుంది. ప్రస్తుతం మీ దగ్గర వేదాంత లిమిటెడ్ యొక్క ఒక షేరు ఉంటే, విభజన తర్వాత ఏర్పడే ఈ 5 కంపెనీలలో ఒక్కో షేరును పొందుతారు..

వేదాంత లిమిటెడ్
వేదాంత అల్యూమినియం
వేదాంత ఆయిల్ అండ్ గ్యాస్
వేదాంత పవర్
వేదాంత స్టీల్, ఫెర్రస్ మెటీరియల్స్

స్టాక్ మార్కెట్ అంచనాలు.. రూ. 850 టార్గెట్

వేదాంత స్టాక్ గత ఆరు నెలల్లోనే 61 శాతం, గత ఐదేళ్లలో 234 శాతం భారీ రాబడిని ఇచ్చి ఇన్వెస్టర్లలో సరికొత్త జోష్‌ను నింపింది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్ట్ అన్షుల్ జైన్ షేరుకు బై రేటింగ్ ఇచ్చారు.

టార్గెట్ ధర: రూ.850
స్టాప్ లాస్: రూ. 730

గడువు ఎప్పుడు..?

మొత్తం డీమెర్జర్ ప్రక్రియను జూన్ 30 నాటికి పూర్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే కొన్ని ప్రభుత్వ అనుమతులు రావాల్సి ఉన్నప్పటికీ, ఇన్వెస్టర్లు మాత్రం దీనిని ఒక సువర్ణ అవకాశంగా భావిస్తున్నారు. 2021లో రూ. 65 వద్ద ఉన్న షేరు ధర నేడు రూ. 800 దరిదాపుల్లో ఉండటం కంపెనీ వృద్ధికి నిదర్శనం.

## తక్కువ పెట్టుబడితో టెక్స్‌టైల్స్ బిజినెస్ ఎలా స్టార్ట్ చేయాలి? లాభాలు ఎలా ఉంటాయంటే?

తక్కువ పెట్టుబడితో టెక్స్‌టైల్ వ్యాపారం ప్రారంభించాలనుకుంటున్నారా? రూ.10 లక్షల బడ్జెట్‌తో



రిటైల్, హోల్‌సేల్ లేదా ఆన్‌లైన్ టెక్స్‌టైల్ బిజినెస్ ఎలా మొదలుపెట్టాలో తెలుసుకోండి. సరైన ప్రణాళిక, మార్కెట్ అవగాహన, ఫ్యాషన్ ట్రెండ్స్ పట్ల దృష్టితో అధిక లాభాలు ఆర్జించవచ్చు. సవాళ్లను అధిగమించి విజయవంతం కావడానికి మార్గదర్శకాలు ఇక్కడ ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించాలని చూస్తున్నవారిలో టెక్స్‌టైల్స్ రంగం మళ్లీ ప్రాధాన్యం పొందుతోంది. ముఖ్యంగా రూ.10 లక్షల బడ్జెట్‌తో చిన్న స్థాయి టెక్స్‌టైల్ వ్యాపారం ప్రారంభించవచ్చు. అయితే సరైన ప్రణాళిక, మార్కెట్ అవగాహన ఉంటేనే లాభదాయకంగా మారుతుంది. ఈ బడ్జెట్‌తో రిటైల్ దుకాణం, హోల్‌సేల్ సప్లై, లేదా ఆన్‌లైన్ టెక్స్‌టైల్ విక్రయాలను ప్రారంభించవచ్చు. ముఖ్యంగా చీరలు, డ్రెస్ మెటీరియల్స్, పిల్లల దుస్తులు, రెడీమేడ్ గార్మెంట్స్ వంటి విభాగాల్లో డిమాండ్ నిరంతరం ఉంటుంది. ప్రారంభంలో షాప్ అద్దె, స్టాక్ కొనుగోలు, ఇంటీరియర్ సెటప్, మార్కెటింగ్ ఖర్చులు కలిపి ఈ మొత్తంలో నిర్వహించవచ్చు. చిన్న పట్టణాలు లేదా సెమీ-అర్బన్ ప్రాంతాల్లో అయితే ఈ బడ్జెట్ సరిపోతుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. లాభాల విషయానికి వస్తే టెక్స్‌టైల్ వ్యాపారంలో మార్జిన్లు సాధారణంగా 20 శాతం నుంచి 40 శాతం వరకు ఉండే అవకాశం ఉంది. సీజనల్ సేల్స్, పండుగలు, పెళ్లిళ్ల సీజన్ సమయంలో డిమాండ్ పెరగడం వల్ల మంచి లాభాలు పొందవచ్చు. అదనంగా ఆన్‌లైన్ విక్రయాలను కలిపితే మార్కెట్ విస్తరణకు అవకాశం ఉంటుంది. తక్కువ ధరకు హోల్‌సేల్‌లో కొనుగోలు చేసి, రిటైల్‌గా అమ్మితే ఆదాయం మరింత పెరగవచ్చు. అయితే ఈ రంగంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ఫ్యాషన్ ట్రెండ్స్ త్వరగా మారడం వల్ల స్టాక్ నిల్వలు నిలిచిపోవచ్చు. పోటీ ఎక్కువగా ఉండటం, ధరల పోటీ కారణంగా లాభాలు తగ్గే అవకాశం ఉంది. అలాగే సరైన సరఫరాదారులను ఎంపిక చేయకపోతే నాణ్యత సమస్యలు తలెత్తవచ్చు. నగదు ప్రవాహాన్ని సరిగా నిర్వహించకపోతే వ్యాపారం ఒత్తిడికి గురవుతుంది. మొత్తంగా రూ.10 లక్షల పెట్టుబడితో టెక్స్‌టైల్ వ్యాపారం ప్రారంభించడం సాధ్యమే కానీ విజయవంతం కావాలంటే సరైన ప్రణాళిక, ట్రెండ్ అవగాహన, మార్కెటింగ్ వ్యూహాలు కీలకం. సరైన నిర్ణయాలు తీసుకుంటే ఈ రంగం స్థిరమైన ఆదాయానికి మంచి అవకాశాలను అందిస్తుంది.

## కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తోందా..? వాట్సప్‌లో సెకన్లలోనే కంప్లైంట్ చేయొచ్చు నెంబర్ ఇదే..




మీ ఇంట్లో ఏమీ వాడకపోయినా కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తోందా..? తప్పుగా వస్తుందని మీకు ఏమైనా అనుమానం ఉందా..? అయితే మీరు అధికారులకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే ఫోన్ కాల్ ద్వారా కూడా వెంటనే కంప్లైంట్ చేసే అవకాశం ఉంది. ప్రతీఒక్కరి ఇంట్లో విద్యుత్ అనేది చాలా ముఖ్యం. మొబైల్ ఛార్జింగ్ నుంచి ఎలక్ట్రిక్ పరికరాలకు ఛార్జింగ్ వరకు కరెంట్ అవసరం. ఇంటికి విద్యుత్ సరఫరా లేకపోతే ఎలాంటి పనులు చేయలేము. దీంతో ప్రజలకు ఇది ఒక ప్రాథమిక అవసరంగా మారిపోయింది. ప్రస్తుతం సామాన్యుల ఇళ్లల్లో కూడా ఫ్రిడ్జ్, ఏసీ, కూలర్, టీవీ, వాషింగ్ మెషిన్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటున్నాయి. దీంతో కరెంట్ బిల్లు అనేది ఎక్కువగా వస్తోంది. అయితే కొన్నిసార్లు తక్కువగా వాడినా కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందనే అనుమానం చాలామందిని వేధిస్తూ ఉంటుంది. ఇలాంటి సమయంలో మీరు అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. తాము కరెంట్ తక్కువగా వాడినా బిల్లు ఎక్కువగా వస్తుందని దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు ఈ నెంబర్ల ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. దీంతో అధికారులు పరిశీలించి మీ సమస్యను పరిష్కరిస్తారు. ఎలా కంప్లైంట్ చేయాలనేది చూద్దాం.


**హెల్ప్ లైన్ నెంబర్ ఇదే..**

కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందనే డౌట్ మీకు ఉంటే 1912 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలి. దీంతో పాటు నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్ లైన్ నెంబర్‌కు వాట్సప్‌లో మెస్సేజ్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశముంది. ఇందుకోసం 8800001915 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అని మెస్సేజ్ పెట్టండి. ఆ తర్వాత మీ భాషను ఎంచుకుని రిజిస్టర్ కంప్లైంట్ ఆప్షన్ ఎంచుకోండి. మీ విద్యుత్ కనెక్షన్ నెంబర్, బిల్లు వివరాలు, ఇతర డీటైల్స్ ఎంటర్ చేయండి. ఆ తర్వాత రిఫరెన్స్ నెంబర్ సేవ్ చేసుకోండి. దీని ఆధారంగా మీ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు. అధికారులు పరిశీలించి మీ బిల్లు కరెక్ట్‌గానే వచ్చిందా.. లేదా ఏదైనా తప్పుగా వచ్చిందా అనేది చెబుతారు.

బిల్లు రివైజ్ చేసే అవకాశం

కొన్నిసార్లు కరెంట్ బిల్లులో సాంకేతిక సమస్యల వల్ల తప్పుగా బిల్లు రావచ్చు. కొన్ని పరిస్థితుల్లో పొరపాట్లు వల్ల బిల్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో ఈ హెల్ప్ లైన్ నెంబర్ల ద్వారా మీరు ఇంటి వద్ద నుంచే మొబైల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ బిల్లు తప్పుగా ముద్రిస్తే రివైజ్ చేసి మళ్లీ జారీ చేస్తారు. ఫిర్యాదు చేసిన మూడు నుంచి 7 రోజుల్లోపు విద్యుత్ అధికారులు మీ ఇంటికి వచ్చి మీటర్‌ను పరిశీలిస్తారు. మీటర్‌లో ఏదైనా టెక్నికల్ సమస్య ఉంటే సరిచేస్తారు. ఈ హెల్ప్ లైన్ నెంబర్లు అనేది దేశవ్యాప్తంగా అందుబాటులోకి ఉంటాయి. 24 గంటల పాటు ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు.

## వార్నీ కీబోర్డ్‌లో స్పేస్ బార్ వెనుక ఇంత పెద్ద కథ ఉందా..? ఆ సైజు సంగతి ఏంటంటే..




ఈ రోజుల్లో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు మన దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా మారిపోయాయి. ఆఫీసు పని అయినా, వ్యక్తిగత చాట్‌లు అయినా, కీబోర్డులను ప్రతిచోటా ఉపయోగిస్తాం. కానీ కీబోర్డులోని స్పేస్‌బార్ మిగతా అన్ని బటన్ల కంటే ఎందుకు పెద్దగా ఉంటుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? దీనిని రోజూ ఉపయోగించినప్పటికీ చాలా మందికి సమాధానం తెలియని ప్రశ్న ఇది. ఇంతకీ కీబోర్డులోని స్పేస్ బార్ మిగతా బటన్ల కంటే ఎందుకు పెద్దగా ఉంటుందో ఇప్పుడు చూద్దాం.. మనం కంప్యూటర్ వాడుతున్నప్పుడు వందల సార్లు స్పేస్ బార్‌ను నొక్కుతుంటాం. కానీ కీబోర్డ్‌లోని మిగతా అక్షరాలు, నంబర్ల కీలు చిన్నవిగా ఉండి, కేవలం స్పేస్ బార్ మాత్రమే అంత పొడవుగా ఎందుకు ఉంటుందని ఎప్పుడైనా ఆలోచించారా? దీని వెనుక కేవలం డిజైన్ మాత్రమే కాదు, టైపింగ్ సులభతరం చేసే టెక్నాలజీ కూడా ఉందని తెలిస్తే మీరు అవాక్కవ్వాల్సిందే. అదేంటంటే..

**బొటనవేళ్ల ఉపయోగం (Thumb Position):**

మనం కీబోర్డ్‌పై చేతులు పెట్టినప్పుడు మన వేళ్లన్నీ వివిధ అక్షరాల మీద ఉంటాయి. కానీ, రెండు చేతుల బొటనవేళ్లు మాత్రం కీబోర్డ్ కింది భాగంలో ఖాళీగా ఉంటాయి. మనం ఏ అక్షరాన్ని టైప్ చేసినా, పదాల మధ్య ఖాళీ ఇవ్వడానికి బొటనవేలిని వాడటం అత్యంత సులభం. అందుకే రెండు బొటనవేళ్లకు అందుబాటులో ఉండేలా స్పేస్ బార్‌ను పొడవుగా తయారు చేశారు.

**టైపింగ్ వేగం (Typing Speed):**

ప్రతి పదానికి మధ్య ఖాళీ ఇవ్వడం అనేది టైపింగ్‌లో అత్యంత ముఖ్యమైన ప్రక్రియ. ఒకవేళ స్పేస్ బార్ చిన్నదిగా ఉంటే, మనం టైప్ చేసే ప్రతిసారీ దాన్ని వెతుక్కోవాల్సి వస్తుంది. దీనివల్ల టైపింగ్ వేగం (Speed) మరియు ఏకాగ్రత దెబ్బతింటుంది. స్పేస్ బార్ పెద్దదిగా ఉండటం వల్ల కీబోర్డ్ వైపు చూడకుండానే మనం వేగంగా టైప్ చేయగలుగుతాం. టైపింగ్ చేసేటప్పుడు చేతులు అలసిపోకుండా, సహజమైన భంగిమలో ఉండటానికి ఈ డిజైన్ సహాయపడుతుంది. ఎడమ చేతి వాటం ఉన్నవారైనా, కుడి చేతి వాటం ఉన్నవారైనా సమానంగా ఉపయోగించుకునే ఏకైక కీ ఈ స్పేస్ బార్. పాత కాలపు టైప్‌రైటర్ల నుండి నేటి మోడరన్ కీబోర్డ్స్ వరకు ఈ సంప్రదాయం కొనసాగుతోంది. టైపింగ్ చేసేటప్పుడు మన వేళ్లు కీబోర్డ్ మధ్యలో ఉన్నా, చివర్లో ఉన్నా బొటనవేలు సులభంగా తాకేలా దీనిని అమర్చారు. చిన్నవిగా అనిపించే ఇలాంటి డిజైన్ మార్పుల వెనుక మానవ సౌకర్యం, పని సామర్థ్యాన్ని పెంచే గొప్ప ఇంజనీరింగ్ దాగి ఉంది.

## పెట్రోల్ బంక్ సీక్రెట్ కోడ్ 110, 210 రూపాయలకే ఎందుకు పెట్రోల్ పోయిస్తారో తెలుసా? అసలు కారణాలు ఇవే!




గతంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో చిప్స్ వాడి మోసాలకు పాల్పడిన ఘటనలు వార్తల్లో నిలిచాయి. నేడు డిజిటల్ మెషీన్లు వచ్చినప్పటికీ, పాత భయాల వల్ల చాలామంది ఇప్పటికీ ఈ 'అనీవెన్ అమౌంట్' పద్ధతినే అనుసరిస్తున్నారు. అలాగే పెట్రోల్.. సాధారణంగా మనం పెట్రోల్ బంకుకు వెళ్ళినప్పుడు రౌండ్ ఫిగర్ (100, 500 వంటివి) చెప్పడం అలవాటు. కానీ కొంతమంది మాత్రం కావాలనే చిల్లర కలిపి మరీ చెబుతుంటారు. ఇది కేవలం అలవాటు మాత్రమే కాదు, దీని వెనుక కొన్ని ఆసక్తికరమైన కారణాలు, వినియోగదారుల అవగాహన దాగి ఉన్నాయి.

**1. మెషీన్ల 'ప్రీసెట్' భయం (Preset Logic):**

చాలామంది మనసులో ఒక బలమైన నమ్మకం ఉంది. పెట్రోల్ బంకుల్లోని మెషీన్లలో 100, 200, 500 వంటి అంకెలకు ముందుగానే సాఫ్ట్‌వేర్ సెట్టింగ్స్ (ప్రీవంవ్) చేసి ఉంటారని, అలా రౌండ్ ఫిగర్ చెప్పినప్పుడు పెట్రోల్ తక్కువ పడే అవకాశం ఉందని వారు భావిస్తారు. అందుకే ఆ అంకెలకు బదులుగా 110 లేదా 210 వంటి 'ఆడ్ నంబర్స్' చెబితే మెషీన్ సెట్టింగ్‌ను బైపాస్ చేయవచ్చని నమ్ముతారు.

**2. మానసిక సంతృప్తి కోసం:**

ఇలా అదనంగా 10 రూపాయలు కలిపి పోయించడం వల్ల మనకు సరైన పరిమాణంలో పెట్రోల్ పడిందని ఒక రకమైన మానసిక తృప్తి కలుగుతుంది. తాము ఎక్కడా మోసపోలేదనే ధైర్యం కస్టమర్లలో పెరుగుతుంది.

**3. పంప్ సిబ్బందిని అప్రమత్తం చేయడం:**

కస్టమర్ 110 లేదా 510 రూపాయలని అడిగినప్పుడు, పెట్రోల్ పోసే సిబ్బందికి ఒక సంకేతం అందుతుంది. ఈ కస్టమర్ చాలా అవగాహన ఉన్న వ్యక్తి అని, ఏదైనా మోసం చేస్తే కనిపెట్టేస్తారని వారు అప్రమత్తం అవుతారు. తద్వారా సిబ్బంది ఏవైనా 'చేతివాటం' ప్రదర్శించకుండా జాగ్రత్త పడతారు.

**4. పాత కాలపు అనుభవాలు:**

గతంలో కొన్ని పెట్రోల్ బంకుల్లో చిప్స్ వాడి మోసాలకు పాల్పడిన ఘటనలు వార్తల్లో నిలిచాయి. నేడు డిజిటల్ మెషీన్లు వచ్చినప్పటికీ, పాత భయాల వల్ల చాలామంది ఇప్పటికీ ఈ 'అనీవెన్ అమౌంట్' పద్ధతినే అనుసరిస్తున్నారు.

**పెట్రోల్ పోయించేటప్పుడు మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

కేవలం డబ్బులు మార్చి చెప్పడమే కాదు, పెట్రోల్ పోయించేటప్పుడు ఈ కింది విషయాలను కూడా తప్పక గమనించాలి:


జీరో (వతీశీ) చెక్ చేయండి: పెట్రోల్ పోయడం ప్రారంభించే ముందు మీటర్ '0' వద్ద ఉందో లేదో ఖచ్చితంగా చూడండి.


రీడింగ్ వేగం: మీటర్ రీడింగ్ అసాధారణ వేగంతో పరిగెడుతుంటే అనుమానించాల్సిందే.

రసీదు అడగండి: పెట్రోల్ పోయించుకున్నాక తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోండి. ఏదైనా ఫిర్యాదు చేయాలన్నా ఇది ఆధారంగా పనిచేస్తుంది.

డెన్సిటీ (Density): పెట్రోల్ బంక్ మీటర్ వద్ద డెన్సిటీ రీడింగ్ కూడా ఉంటుంది. అది ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల మేరకు ఉందో లేదో అప్పుడప్పుడు గమనించాలి.

## ఉద్యోగం వదిలేసి కోట్లు సంపాదిస్తున్నాడు 4 నెలల్లోనే రూ.1 కోటి విలువైన కంపెనీని నిర్మించిన 24 ఏళ్ల యువకుడు!





తన లక్ష్యానికి చేరుకోవడానికి ఉజ్వల్ రాత్రింబవళ్లు శ్రమించాడు. క్రియేటర్ల అవసరాలను తీరుస్తూ తన ప్లాట్‌ఫామ్‌ను డెవలప్ చేశాడు. ఫలితంగా కేవలం 4 నెలల వ్యవధిలోనే అతని కంపెనీ టర్నోవర్ రూ.1 కోటి రూపాయలకు చేరుకుంది. ఇప్పుడు ఇది భారతదేశపు బెస్ట్ ఇన్‌స్టాగ్రామ్ ఆటోమేషన్ ప్లాట్‌ఫామ్స్‌లో ఒకటిగా గుర్తింపు పొందింది.. కంటెంట్ క్రియేటర్ల కష్టాలను గుర్తించి, వారికి పరిష్కారాన్ని చూపడం ద్వారా ఒక యువకుడు ఎలా సక్సెస్ అయ్యాడో తెలిపే స్ఫూర్తిదాయక కథనం ఇది. నేటి డిజిటల్ యుగంలో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా లక్షలాది మంది కంటెంట్ క్రియేట్ చేస్తున్నారు. అయితే క్రియేటర్లు మంచి కంటెంట్ అందిస్తున్నప్పటికీ, వారికి వచ్చే వేలాది డైరెక్ట్ మెసేజ్‌లు (ఐవీం), కామెంట్లు, ఆడియన్స్ ఎంగేజ్‌మెంట్‌ను మేనేజ్ చేయడం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ సమస్యను గమనించిన ఉజ్వల్, అతని కో-ఫౌండర్, దీనికి పరిష్కారంగా 'ఇన్‌స్టాగ్రామ్ ఆటోమేషన్ ప్లాట్‌ఫామ్' అనే సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చారు.

తన్మయ్ భట్ రిజెక్ట్ చేసినా వెనకడుగు వేయలేదు

ఉజ్వల్ తన ప్రయాణంలో ఎన్నో ఆటంకాలను ఎదుర్కొన్నాడు. సరైన ఫండ్స్ లేకపోవడం, మార్కెటింగ్ స్ట్రాటజీలు తెలియకపోవడం వంటి సవాళ్లు ఎదురయ్యాయి. చివరికి ప్రముఖ యూట్యూబర్ తన్మయ్ భట్ కూడా ఉజ్వల్ ఐడియాను రిజెక్ట్ చేశాడట. కానీ, తన ఐడియాపై నమ్మకంతో పట్టుదలతో ముందుకు సాగాడు.

**ఇన్‌స్టాగ్రామ్ ఆటోమేషన్ అంటే ఏంటి?**

క్రియేటర్లు పోస్ట్ చేసినప్పుడు వచ్చే వేలాది మెసేజ్‌లకు ఆటోమేటిక్‌గా రిప్లై ఇవ్వడం, లింక్స్ పంపడం వంటి పనులను ఈ సాఫ్ట్‌వేర్ చేస్తుంది. దీనివల్ల క్రియేటర్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, వారి ఫాలోవర్లతో కమ్యూనికేషన్ మెరుగుపడుతుంది.

**కేవలం 4 నెలల్లోనే అద్భుతం**

తన లక్ష్యానికి చేరుకోవడానికి ఉజ్వల్ రాత్రింబవళ్లు శ్రమించాడు. క్రియేటర్ల అవసరాలను తీరుస్తూ తన ప్లాట్‌ఫామ్‌ను డెవలప్ చేశాడు. ఫలితంగా కేవలం 4 నెలల వ్యవధిలోనే అతని కంపెనీ టర్నోవర్ రూ.1 కోటి రూపాయలకు చేరుకుంది. ఇప్పుడు ఇది భారతదేశపు బెస్ట్ ఇన్‌స్టాగ్రామ్ ఆటోమేషన్ ప్లాట్‌ఫామ్స్‌లో ఒకటిగా గుర్తింపు పొందింది. "ఉద్యోగం అంటే ఒకరి కింద పనిచేయడం.. వ్యాపారం అంటే పదిమందికి పని ఇవ్వడం" అనే సూత్రాన్ని నమ్మిన ఉజ్వల్..

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com